# జాతీయ ఫ్యాషన్ షోలో మనోళ్లు

## మెరిసిన హైదరాబాదీలు


నందిగామకు చెందిన జటావత్ వాసునాయక్. హైదరాబాద్‌కు చెందిన రాషీ జోషిలు

**నందిగామ, జూలై12, ప్రభాతవార్త :** కృషి పట్టుదల సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించారు మన హైదరాబాదీలు. బె ంగళూరులో జరిగిన జాతీయ ప్యాషన్ షోలో ఐకాన్ ఆఫ్ ఇండియా 2024 విజేతలుగా నందిగామ మండలానికి చెందిన డిగ్రీ విద్యార్థి జటావత్ వాసునాయక్ హైదరాబాద్‌కు చెందిన రాషీ జోషిలు అత్యున్నత ప్రతిభ కనబరిచి విన్నర్‌గా నిలిచి రికార్డు సృష్టించారు. ఇరు వురు హైదరాబాది యవతి యవకులు జాతీయ ప్యాషన్ షోలో మెరిసి విజయ పతాకం ఎగురవేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీజోన్ ఐజిపి


మల్టీజోన్ ఐజిపి సత్యనారాయణకు పూలమొక్కను అందజేస్తున్న ఎస్పీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాయలాన్ని మల్టీజోన్ ఐజిపి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ ఆయనకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఐపిజి జిల్లా ఎస్పీతో పలు విషయాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పీ పివి మురళీధర్ ,తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ వీరేష్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను ఛాంబర్‌లో కలిసి కీసర దాయరలో దళితులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపి వి.హన్మంత్‌రావు

## జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసిన మాజీ ఎంపి వి.హన్మంత్‌రావు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త**

కీసర దాయర రెవెన్యూ పరిధిలో దళితులకు స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో పట్టాలు 38ఇ కింద పది మంది కుటుంబాలకు భూములకు పట్టాలు ఇవ్వటం జరిగిందని, ఆ భూములు దళితులకు దక్కకుండ పోతున్నాయని, దళితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను మాజీ ఎంపి వి.హన్మంత్‌రావు కలిసి వినతిపత్రం అందజేసి కోరారు. శుక్రవా రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు మాజీ ఎంపి హన్మంత్‌రావు బాధితులతో కలిసి విచ్చేసి జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను ఛాంబర్‌లో కలిశారు. భూములు కోర్టు పరిధిలో ఉండి కేసులో ఉన్నా వివాదంలో ఉన్నా గతంలో కీసర ఆర్డీఓ ఆ భూములకు కన్వర్షన్ ఇచ్చారని వెంటనే దాన్ని రద్దు చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. దళితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరటం జరిగిందని, కలెక్టర్ పరిశీలిస్తామని చెప్పారని అన్నారు. దీనిలో మాజీ ఎంపి హన్మంత్‌రావుతో పాటు పలువురు బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

## 3000 కోట్లతో ప్రాంతం అభివృద్ధి చేస్తా

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూర్, జూలై 12, ప్రభాతవార్త** 3000 కోట్లతో ప్రాంతం అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేరెల్లి అల్లిపూర్ కుక్కింద గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని చెప్పారు. పేదల సంక్షేమ కోసం పాత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులను ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ చెక్కులను అందజేయడం జరగిందని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎన్నికల కోడ్ కారణంగా కొంత ఆలస్యం జరిగిందని అన్నారు. అనంతరం ధారూర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మి షాదీముబారక్ 58 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్టెక్టర్ సుధీర్ తహసీల్దార్ సాజిదాబేగం ఎంపిడివో నరసింహులు ఎంఈవో బాబుసింగ్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్ మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి నాయకులు బాబాఖాన్ బుచ్చయ్యగౌడ్ యునస్ తదితరులు పాల్గొన్నారు.

### స్పీకర్‌ను కలిసిన ఐజి

ధారూర్ రైతు వేదికలలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను మల్టీజోన్ 2ఐజి సత్యనారయణ ఐపిఎస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని స్పీకర్ అన్నారు. అనంతరం ఐజిని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సీఐ రామకృష్ణ మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛంతో ఐజిని కలిశారు. ఐజితో పాటు వికారాబాద్ జిల్లా ఎస్పి నారాయణరెడ్డి పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన మహిళ

**కీసర, జులై12, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల చేతిలో మహిళ మోసపోయిన సంఘటన శుక్రవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలు లహరి తెలిపిన వివరాల ప్రకారం వాట్స్ అప్ గ్రూపులో వచ్చిన వర్క్ ఫ్రమ్ హోంను చూసి ఇంటి నుండే పని చేసుకోవచ్చని నమ్మింది. వాట్స్ అప్ గ్రూపులో టెలిగ్రామ్ ఐడిని డౌన్‌లోడ్ చేసుకోమని సైబర్ నేరగాళ్లు చెప్పిన మాటలను నమ్మి టెలిగ్రామ్ ఐడిని డౌన్‌లోడ్ చేసింది. వాట్స్ అప్ గ్రూపులో రేటింగ్ ఇవ్వడానికి ప్రయత్నం చేసింది. మొదట్లో 3 వందల నుండి 5 వేల వరకు డబ్బులు క్రెడిట్ కావడంతో నిజమేనని నమ్మింది. ఇలా డబ్బులు వేస్తూ ఉండటంతో నిజమేనని నమ్మి సైబర్ నేరగాళ్లకు బ్యాంకు అకౌంట్ వివరాలను ఇచ్చింది. మీరు ఇంకా టాస్క్ చేయాలని ఒక గ్రూపులో ఆడ్ చేశారు. ఇలా టాస్క్ చేయడంతో అకౌంట్‌లో నుండి 5 లక్షల 72 వేలు సైబర్ నేరగాళ్ల మాయం చేశారు. దీంతో ఏమి చేయాలో అర్థం కాక సైబర్ పోలీసులను ఆశ్రయించింది. ఈ కేసును సైబర్ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ

**పెద్దేముల్, జులై 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిషేదించిన గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ గిరి హెచ్చరించారు. శుక్రవారం పెద్దేముల్ గ్రామానికి చెందిన చాకలి సురేష్ కిరాణ దుకాణంలో గుట్కాలు విక్రయిస్తున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ గిరి తన సిబ్బందితో కలిసిదాడులు చేయగా 1680 గుట్కా పాకెట్లు లభించాయి. వీటి విలువ సుమారు 3710 రుపాయిలు ఉంటుందని ఎస్ఐ గిరి తెలిపారు. గుట్కాలువిక్రయిస్తున్న చాకలి సురేష్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.


స్వాధీనం చేసుకున్న నిషేధిత గుట్కాలు

# అమ్మఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేయాలి

## కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశాలు

## పాఠశాలల్లో మౌలిక వసతుల పనుల పరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**దోమ, జూలై 12, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా దోమ మండలం అమ్మ ఆదర్శపాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగు తున్న పనులను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమ మండలంలోని బొంపల్లి బాసుపల్లి గ్రామాలలో ఉన్నత మరియు ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. మౌలిక సదుపాయాలు పెంపొందించేం దుకు వీలుగా చేపట్టిన పనులను పరిశీలించారు. దోమ మండలంలోని బొంపల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో వంటగది వరండా వాటర్ సంప్ టాయిలెట్స్ తదితర నిర్మాణాల మరమ్మతు పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిసన్ భగీరథ నీరు సరఫరా జరుగుతోందా వాటర్ సప్లై కనెక్షన్ ఉందా నీటి సరఫరా విషయమై వివరాలు సేకరించి రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చాలవరకు పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని ఇంకనూ పలు స్కూళ్లలో వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పకడ్బంధీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. వర్షాకాలం సీజన్ అయినందున పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యమరియు ఉపాధ్యాయుల సంఖ్యకు సంబంధించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో మూడువరుసలు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం దోమ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి రోజు ఓపికి ఎంత మంది వస్తున్నారు. అంబులెన్స్ ఉందా ఎంత మంది స్టాఫ్ ఉన్నారని వివరాలు అగిడి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చి పెషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఓపి స్లిప్స్ అందుబాటులో ఉంచుకోవాలని సంబంధింత డాక్టర్‌కు ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళలతో మాట్లాడారు. మహిళలు సబ్సిడీ లోన్స్ తీసుకుని ఏమి పనులు చేస్తున్నారని అడుగగా కుట్టుమిషన్‌లు కోళ్లఫామ్స్ క్యాంటిన్ పెట్టుకుని నడుపుతున్నామని కలెక్టర్‌కు తెలిపారు. ఐకేపి ద్వారా ప్యాడి ప్రోక్యూర్‌మెంట్ జరుగుతుందా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తధనంతరం దోమ మండలం కస్తూరా గాంధీ బాలికల విద్యాలయం సందరి ్శంచారు. వంటగది టైలెట్స్ రన్నింగ్ వాటర్ అన్నింటిని పరిశీలిం చారు. మిషన్ భగీరథ వాటర్ సప్లై ఏర్పాటు చేసేలా చర్య లు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. బాలికలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కలెక్టర్ పా టు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి ఎంపిడివో మహే ష్ బాబు తహసీల్దార్ పురుషోత్తం ఈఈ బాబు శ్రీనివాస్ ఎమ్ఇఓ హరి చందు పద్మజ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు డాక్టర్ రజిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 63 లక్షల మొక్కలు నాటాలన్నదే లక్ష్యం

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాలో 63లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో వనమహోత్సవంపై, అదే విధంగ అమ్మ ఆదర్శ పాఠశాల, ప్రజాపాలన కేంద్రాలు, మహిళా శక్తి అంశాలపై ఎంపిడిఓలతో, మున్సిపల్ కమిషనర్లతో, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వనమహోత్స వ కార్యక్రమంలో మున్సిపాల్టీలకు (కమిషనర్లకు), మండలాల (ఎంపిడిఓ) అధికారులకు, జిల్లా అధికారులకు కేటాయించిన విధంగ మొక్కలను నాటి లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 63లక్షల మొక్కలు నాటేందుకు రెడీగా ఉన్నాయన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటటం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరు ఇంటి ముందు మొక్కలు నాటేందుకు మొక్కలను ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. మొక్కల పెంపకం వల్ల ఆక్సిజన్ అందుతుందని, మానవమనుగడకు చెట్లు పెంచటం ఎంతో అవసరమన్నారు. వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటి పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులు, ఎంపిడిఓలు, జిల్లా అధికారులకు కేటాయించిన టార్గెట్‌ను పక్కా యాక్షన్ ప్లాన్‌తో పూర్తి చేయాలన్నారు. ముందుగా మొక్కలు నాటేందుకు ప్రదేశాలను గుర్తించాలన్నారు. నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేసి రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగ తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన పనులు చాలా వరకు పూర్తి కావచ్చినట్లు, పలు స్కూల్స్‌లో వివిధ దశల్లో నిర్మాణ పనులు ఉన్నట్లు, వాటిని కూడ పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగ పనుల పురోగతిపై సమీక్షించారు. నాణ్యత ప్రమాణాలు పాటించేలా పకడ్బంధీ పర్యవేక్షణ జరపాలన్నారు. నిధులకు ఎలాంటి కొరత లేదని త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. మున్సిపాల్టీలో, మండల ఎంపిడిఓ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసినట్లు, వాటిని ప్రజలకు అందుబాటులో కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం కింద వచ్చే ధరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు అందించిన గృహజ్యోతి, మహాలక్ష్మి(గ్యాస్) పథకం విజయవంతంగ కొనసాగేలా అమలు తీరును పర్యవేక్షించాలన్నారు. ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో డేటా విభాగంలో కంప్యూటర్ చేయటానికి ఆపరేటర్లను అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఎక్కువగా ధరఖాస్తులు వస్తే ఎక్కువగా సిస్టమ్స్ ఏర్పాటు చేసి ఉపయోగించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ సాంబశివరావు, డిఇఓ విజయకుమారి, డిఎఫ్ఓ జానకిరామ్, మున్సిపల్ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అధికారులు

# భవిష్యత్తు తరాలకు ఊపిరినిద్దాం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి


మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, తదితరులు

**షాద్‌నగర్, జూలై 12, (ప్రభాతవార్త) :** మనమందరం మొక్కలు నాటి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందజేద్దామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా మున్సిపాల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వచ్ఛమైన గాలి పూర్తిగా కలుషితమవుతుందని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందజేసి వారి ఆరోగ్యాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరు పచ్చని మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. వన మహోత్సవం ఒక యజ్ఞంలా ముందుకు తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ... మొక్కలు నాటడంతోనే మన బాధ్యత తీరిపోదని అవి పెద్దగా అయ్యేవరకు వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతిఒక్కరు మొక్కలు నాటడానికి ముందుకు రావాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ పరిధిలో సుమారు 1.10లక్షల మొక్కలను నాటుతామని, అందులో భాగంగానే నేడు డిగ్రీ కళాశాల మైదానంలో 500 మొక్కలు, ఇతర బహిరంగ ప్రదేశాలలో మరో 500 మొక్కలు నాటుతున్నామని మున్సిపల్ పాలక వర్గం వివరించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, కమీషనర్ వెంకన్న, డిగ్రీ కళాశాల లెక్చరర్లు రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ విశాల విశ్వం, ఎంపీటీసీ కృష్ణ, నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహారి గోడకోసం భారీ వసూళ్లు

## గ్రామంలో ఓ పెద్దమనిషి లక్షల్లో టెండర్

## పంచాయితీ నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణాలు

**మొయినాబాద్, జులై12, ప్రభాతవార్త:** 111 జీవోకు విరుద్ధంగా దాదాపు 25 నుండి 30 ఎకరాల భూమికి ప్రహారి గోడ నిర్మాణం, పెద్ద పెద్ద పిల్లర్లతో, కాంక్రెట్, సీకులతో బందోబస్తుగా నిర్మిస్తున్నారు, ఆ భూముల్లో నుండి ఉన్నటువంటి వాగులను లెక్క చేయకుండా, వాగుపై అక్రమంగా, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వాగులపై ఇష్టానుసారంగా నచ్చినట్లు, బ్రిడ్జీలను నిర్మాంచి, వాగుకు ఇరువైపుల ప్రహరిగోడ నిర్మిణాం చేప్పట్టారు.

వివరాల్లోకి వెలితే మొయినాబాద్ మండలం లోని సురంగల్ గ్రామంలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 275 నుండి 282 వరకు గల సర్వేనెంబర్‌లో ఉన్నటువంటి దాదాపు 25 నుండి 30 ఎకరాల భూమిలో పిల్లర్లతో పెద్ద పెద్దపెద్ద గోడలను చుట్టుపక్కల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగే విదంగా ప్రహరి గోడ నిర్మిస్తున్నారు, గ్రామ పంచాయి కార్యదర్శి 111 జీవొకు విరుద్ధంగా పంట పోల్లాలో ప్రహరి గోడ నిర్మించోదంటు నిర్మాణాలను నిలిపివేయాలని, 3డు నోటీసులను జారిచేసినా లెక్క చేయకుండా, మొత్తం భూమిలో పెద్ద పెద్ద రోడ్లువేసి అంగరంగ వైభంగా విల్లాల కోసం నిర్మాణాలను చేపడుతున్నారు, తేది 20,1, 2024 నాడు చుట్టు పక్కల రైతులు ప్రహరిగోడను చూసి ఆందోళన చెందుతున్న సమయంలో వార్త పేపర్‌లో వాగుపై అక్రమ నిర్మాణాలు గూర్చి కథనాలు వచ్చాయి, మరిసటి రోజు ఇరిగేషన్ అధికారులు డిపివో స్తాయి నుండి మండల వర్కింగ్ ఇన్స్‌పెక్టర్ వరకు అందరు వచ్చి పూర్తిగా వాగును పరిశిలించి, ఎవరిని అడిగి ఈ వాగులపై అక్రమంగా వంతెనలు కడుతున్నారంటు ప్రశ్నించి ఎక్కడి పనులు అక్కడే నిలిపివేయాలని తెలిపారు, తేది 6, ఫిబ్రవరి 2024 నాడు పూర్తిగా రెవెన్యూ సిబ్బందితో ఇరిగేషన్ అధికారులు వచ్చి వాగు చుట్టుపక్కల భూమిని సర్వే నిర్వహించారు, పనులను నిలిపివేయాలని చెప్పినా వినకుండా తిరిగి అక్రమ నిర్మాణదారులు దమ్ముంటే ఏ అధికారి వస్తాడో రమ్మను, దమ్ముంటే మా యొక్క ప్రహరి గోడను ముట్టి చూడాలంటు సంబందిత అధికారులకు సవాళ్ళు విసురుతూ, అధికారుల మాటను లెక్కచేయకుండా, వారిపని వారు చేసుకుంటు వెళ్తున్నారు, ఇది తెలిసిన పంచాయితీ కార్యాదర్శి నిర్మాణాలను ఆపాలంటు వెలితే వారిపై తిరిగి మాటలతో ఎంచేస్తారంటు, బెదిరింపులకు దిగి, మేము అర్ధరాత్రి, నిర్మాణాలను చేపడుతాము, పూర్తిగా ఎవరిని లోపలికి రానివకుండా, గేట్లు మూసి నిర్మిస్తాము ఏవరువస్తారో రమ్మంటు వాగ్వాదానికి దిగుతున్నారు, చుట్టు పక్కట రైతులు మాత్రం వర్షాకాలంలో వర్దలు వచ్చి ఎత్తులో ఉన్న భూమి నుండి వరద వస్తే వారి యొక్క ప్రహరి గోడలకు తగిలి తిరిగి రైతుల యొక్క పంట పోలాలు మునిగే ప్రమాదం ఉందని, చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారు, ప్రహరి గోడ నిర్మాణానికి వాటర్ సప్లై చేసే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, రిపోర్టలపై బెధిరింపులకు దిగుతున్నారు, వెంటనే అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నవారిపై సంబంధిత అధికారులు వెంటనే స్పంచదించి ప్రహరిగోడను కూల్చీ చుట్టుపక్కల రైతులకు మేలుచేయాలని కోరుతున్నారు,


వాగుపై అనుమతులు లేకుండా బ్రిడ్జి, వాగుకు ఇరువైపుల ప్రహరీగోడ

### మొయినాబాద్ మండల ఇరిగేషన్ ఎ.ఈ. లక్ష్మి

జనవరి, 20 2024 లో వార్త కథనాలతో ఇరిగేషన్ అధికారులతో కలిసి పూర్తిగా వాగును పరిశిలించి, అక్కడ అక్రమంగా వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జీపై వారిని ప్రశ్నించాము, మేము పూర్తిగా వాగును సర్వేచేసి, హద్దులను ఏర్పాటు చేసేంతవరకు ఇక్కడ ఎలాంటి ప్రహరిగోడలను, వాగుకు అనుకోని నిర్మాణాలను చేయకుడదని చెప్పాము, రెవెన్యూ అధికారులు సర్వేనిర్వహించారు, రిపోర్ట్ కోసం అగాము, రెవెన్యూ రిపోర్ట్ రాగానే అక్రమంగా వాగుపై నిర్మాణాలను తోలగిస్తాము.

### డిఎల్‌పీవో, సతీష్

రంగారెడ్డి జిల్లా డిఎల్‌పివో మాట్లాడుతూ 111 జీవొలో పర్యావరణానికి తూట్లు పోడుస్తు, జీవోకు విరుద్ధంగా పండించే పంట పోల్లాల్లో ప్రహరి గోడలు, అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదన్నారు, చట్టం అందరికి సమానంగా ఉంటుందని, సురంగల్ రెవెన్యూలో జరుగుతున్న నిర్మాణానికి గ్రామ కార్యాదర్శి 3 నోటీసులు జారిచేసారన్నారు, చివరిగా డిమాలిష్ నోటీసు జారీచేసి కూల్చివేస్తామన్నారు, వినకుండా అధికారులు లేని సమయంలో నిర్మణాలు చేపడితే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

### మొయినాబాద్ తహశీల్దార్ గౌతమ్ కుమార్

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కోరిన విధంగా సురంగల్ రెవెన్యూలో ఉన్నటువంటి వాగుపై మా యొక్క రెవెన్యూ సిబ్బందితో వెల్లి సర్వే నిర్వహించడం జరిగింది, వాటికి సంబంధించన పూర్తి రిపోర్ట్, సోమవారం 15 జులై వరకు పూర్తి రిపోర్ట్ అందిస్తామన్నారు,


జీవోకు విరుద్ధంగా చుట్టుపక్కల రైతులకు ఇబ్బందులు కలిగే విధంగా ప్రహరి గోడ నిర్మాణం

## శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు వెల్లువ



నూతి శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ మమతసంతోష్‌గుప్తలు

**గన్‌ఫౌండ్రి, జూలై 12ప్రభాతవార్త:** రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి భాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్ ను గోషామహల్ నియోకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ పి.మమత,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌గుప్తలు శాలువ కప్పి సన్మానించారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఇవ్వడం జరుగుతుందనే దానికి నూతిశ్రీకాంత్ అన్నారు.10వ సంవత్సరాల పాటు కాంగ్రెస్‌పార్టీ పటిష్టత కోసం కష్టపడినట్లు చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేద,బడుగు వర్గాల సంక్షేమకోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### నల్లపోచమ్మ దేవాలయంలో లక్ష్మణ్‌రావు గుప్త పూజలు

**బేగంబజార్, జూలై 12ప్రభాతవార్త:** ఆషాడమాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సచివాలయంలోని నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్బంగా నిర్వాహకులు సాయికుమార్,పి.శివలాల్,సేనా ప్రతినిధులు ఏర్రంశ్రీనివాస్,మనోజ్‌మోగలగిద్ధి,నరేష్,ప్రవీణ్‌కుమార్,అస్మిత్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

### విఠలేశ్వర పాండురంగ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



విఠలేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఆలయప్రధాన అర్చకులు రాజుమహారాజ్,ఈచిత్రంలోఅధ్యక్షులు.వి.కిషన్‌యాదవ్,కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్‌లు

**అఫ్జల్‌గంజ్,జూలై 12ప్రభాతవార్త:** భక్తుల కోరికలు తీర్చే జంగల్‌విఠోభాస్వామి (పాండురంగ స్వామి) ఉస్మాన్‌షాహి విఠలనగర్‌లోని విఠలేశ్వర పాండురంగ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకుగాను ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు వి.కిషన్ యాదవ్,కార్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్‌లు తెలిపారు. ఈమేరకు ఆలయంలో వివిధ ప్రభుత్వవిభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయప్రధాన ఆర్చకులు గోవింద్ రాజుమహారాజ్,వి.పాండుయాదవ్,రఘునందన్‌యాదవ్,పివ ాణిక్‌రావులతో కలిసి వారు మాట్లాడుతూ ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా ఈనెల 16నుంచి మొదలుకుని 24వ తేది వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఆలయంలో పూజలు చేస్తే కోరికలు ఫలిస్తాయని భక్తులకు అత్యంత విశ్వాసం ఉన్నందున ఈ ఆలయానికి ప్రజా ప్రతినిధులు,భక్తులు బ్రహ్మాత్సవాలకు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారన్నారు.ప్రతియేటా ఆషాడ మాసంలోని తొలి ఏకాదశి పురస్కరించుకుని మంగళవారం పాండురంగస్వామి బ్రహోత్సవ పూజలు ప్రారంభమవుతాయన్నారు.విఠల్‌నగర్ ఉస్మాన్‌షాహిలో ఉన్న చారితాత్మకమైన జంగల్ విఠోభా దేవాలయంలో విఠలేశ్వర బాల భక్త సమాజ్ ఆద్వర్యంలో వేద పండితులు తెల్లవారు జామున బ్రహ్మాముహూర్త మునమహాభిషేకం, పూజ ,హారతితదితర పూజాధికాలను చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో ఆలయకమిటి ప్రతినిధులు మల్లేశం, గణేష్, యాదవ్,కట్టరమేష్‌ముదిరాజ్,బోయినివెంకటేష్‌యాదవ్ ట్రాఫిక్,జిహెచ్ఎంసి,విద్యుత్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం



**అత్తాపూర్ జూలై12,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అండ్ సైన్స్ శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది .వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రఘు రామిరెడ్డి ,జిఎన్ఐటిఎస్ ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి అవగాహన ఒప్పందం పత్రాలపై సంతకాలు చేశారు.ఆధునిక టెక్నాలజీని వ్యవసాయ కార్యకలాపాలలో వినియోగించుకునేందుకు ఇరు సంస్థలు కలిసి పని చేయనున్నాయి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ,జిఎన్ఐటిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**-శివరాంపల్లిలో ఫ్రైడే డ్రై డేలో డిప్యూటి కమిషనర్,కార్పొరేటర్**



**అత్తాపూర్ జూలై12,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవి కుమార్, కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు.శుక్రవారం ఫ్రైడే డ్రై డేలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా డిప్యూటీ కమిషనర్ ,కార్పొరేటర్ మాట్లాడుతూ....చికెన్ గినియా,మలేరియా వంటీ వెక్టర్ ద్వారా వచ్చే సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.స్కూల్ ,ఇంటి ఆవరణలో నీరు నిల్వకుండా ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల భారిన ప్రజలు పడే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో శివరాంపల్లిలో పరిసరాల శుభ్రత,సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ,ఈఎన్‌టి శ్రీనివాస్,డై ఎస్‌డబ్ల్యుఎం శ్రీనివాసులు,ఎఈ ఉదయ్,ఎస్ఎస్ ప్రవీణ్,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ నందిని, పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణరావు

### -రాష్ట్రంలో కొత్తగా మరో 40 ఫైర్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రయత్నం

**గచ్చిబౌలి, జూలై 12 ప్రభాతవార్త**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సేవలు అందించేందుకు కొత్త ఫైర్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ నూతన డైరెక్టర్ జివి.నారాయణరావు అన్నారు. ప్రస్తుతం నగరంలో ఉన్న ఫైర్ స్టేషన్లతో పాటు కొత్తగా 7 ప్రాంతాల్లో ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన జివి.నారాయణరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన నారాయణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 146 ఫైర్ స్టేషన్లు సేవలు అందిస్తున్నాయని, కొత్తగా మరో 40 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. నూతన ఫైర్ సర్వీస్ యాక్ట్‌ను సైతం తీసుకువస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంపై ద ృష్టి సారిస్తున్నామని అన్నారు. ఫైర్ సర్వీసెస్‌లో కొత్తగా 450మంది కానిస్టేబుళ్ల నియామకం చేపడుతున్నామని, ప్రస్తుతం ట్రైనింగ్ దశలో ఉన్నారన్నారు. గతంలో తమ శాఖలో డ్రైవర్ల కొరత ఉండేదని, ప్రస్తుతం మరో 200మంది డ్రైవర్ల నియామకానికి సిద్ధమైనట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు జనాభా పెరుగుతుందని, భారీ బహుళ అంతస్థుల నిర్మాణాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. భారీ బహుళ అంతస్థుల నిర్మాణాల్లో అడ్రసబుల్ అలారమ్ సిస్టంతో ఫైర్ కమాండ్ కంట్రోల్ సిస్టంను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేస్తున్నామని, ప్రతి భవనం కంట్రోల్ సిస్టంను ఫైర్ సర్వీసెస్ కేంద్ర కార్యాలయానికి అనుసంధానం చేస్తామని అన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌ను సైతం మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. భారీ భవనాల్లో అగ్నిప్రమాద నివారణ చర్యలపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు తమ సేవలు, పిర్యాదుల కోసం డయల్ 101లో సంప్రదించాలని సూచించారు.

## శాఖాంబరీ దేవి అలంకారంలో శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారు

**బేగంపేట జూలై 12,ప్రభాతవార్త**

ఆషాడ బోనాల జాతరలో భాగంగా శుక్రవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారు శాఖాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకునేందుకు ఆలయానికి భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు.శాఖాంబరీ దేవి రూపంలో ఉన్న అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ వారి ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేసారు.ఉదయం,సాయంత్రం సమయంలో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఈ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల పూలతో పాటు వివిధ రకాలైన కూరగాయాలు,ఆకుకూరలతో సుందరంగా అలంకరించారు.భకులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి రావడంతో ఆలయం కిట కిట లాడింది.

### బోనాల ఉత్సవాలకు చెక్కులు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,జూలై 12 ప్రభాతవార్త:** లష్కర్ బోనాలు బారీ ఎత్తున నిర్వహించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన బోనాల వేడుకలకు చెక్కులు పంపిణీ చేయడం అభినందనీయమని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కులో నిర్వహించిన బోనాల ఉత ్సవాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బోనాల ఉత ్సవాలు ఘనంగా జరిపేందుకు 20 కోట్ల రూపాయలు పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 218 ఆలయాలకు ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి ఇన్‌ఛార్జి తహశీల్దార్ అశోక్, డిప్యూటీ తహశీల్ధార్ శివకుమార్, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అండాలు, కాంగ్రెస్ నాయకులు బద్రినాథ్ యాదవ్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, ముప్పిడి మధుకర్, నాగినేని సరిత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : మజ్దూర్ యూనియన్



ధర్నాలో ప్రసంగిస్తున్న మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు

**కంటోన్మెంట్,జూలై 12 ప్రభాతవార్త:** రైల్వేలో పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు కార్మిక సంఘాలు, ఉద్యోగులు సంఘటితంగా ఉద్యమించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్వే సంచాలన్ భవన్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమిస్తామన్నారు. ముందుగా సికింద్రాబాద్ డి.అర్.ఎం. అఫీసస్ నుంచి బారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి కాంమ్రేడ్ రవిందర్, ఏజి.ఎస్.కార్యదర్శులు ఉదయ భాసస ్కర్, మురళీధర్,సరోజినిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, వరప్ర సాద్, ఖాజా బాబా, నవీన్, సిసి.ఎస్. అధ్యక్షులు చిలుక స్వామి, నర్సింహ్మారెడ్డి, నాగలక్ష్మి, రాంమోహన్ పాల్గొన్నారు.

### నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే వివేకానంద

**నిజాంపేట్, జూలై 12, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశం హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ పరిధిలోని ఆయా డివిజన్‌లలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ రామకృష్ణరావు, ఎమ్మార్వో పూల్‌సింగ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



బేగంపేట్‌లో జరిగిన నికాన్ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

### అవంతి ఇంజినీరింగ్ కాలేజికి నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు

**-ఇతర కోర్సులతో పాటు ఆర్ ఎండ్ డీ కి ప్రాధాన్యత**

**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** అవంతి ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ ఎసెస్‌మెంట్ ఎండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(ఎన్ఏఏసీ)లో 'ఏ' గ్రేడ్ గుర్తింపు లభించినట్లు మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎం.శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం బర్కత్‌పురా ప్రాంతంలోని అవంతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. అవంతి ఇంజినీరింగ్ కళాశాల 1992లో ప్రారంభించబడిందని, గతంలో ఈ కళాశాలకు 'బీ' గ్రేడ్ ఉండేదని, కాని ఈ విద్యా సంవత్సరంలో ఎన్ఏసీసీ ఏ గ్రేడ్ ఇచ్చిందని తెలిపారు. విద్యార్థులకు శిక్షణతో పాటు ఇతర కోర్సుల్లో కూడా శిక్షణ ఇస్తున్నామని, ఈ విషయాన్ని ఎన్ఏసీసీ పరిగణలోకి తీసుకుందని పేర్కొన్నారు. విద్యార్థులందరికీ డేటా సైన్సు, డేటా ఎనలిటిక్స్, సైన్స్ సెక్యూరిటీ వంటి వివిధ కోర్సులు బోధిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ కళాశాలలో ఎంఒయు ఒప్పందం చేసుకున్నామని, (ఆర్ఎండ్‌డీ) రీసెర్చ్ ఎండ్ డెవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల కార్యదర్శి ఎం.ప్రియాంక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### దేవాలయాలకు చెక్కుల పంపిణీ

**హైదరాబాద్, జూలై 12 ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల దశాబ్ధి ఉత్సవాలు-2024 దేవాలయాలకు చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శుక్రవారం కాచిగూడలోని తుల్జాభవన్‌లో ప్రారంభించారు. మొత్తం 128 దేవాలయాలకు 50,38,000 రూపాయలకు గాను చెక్కుల పంపిణి తొలి విడతలో భాగంగా 74 దేవాలయాలకు అందజేశారు. మిగతా 54 దేవాలయాలకు రెండో విడతలో చెక్కులు పంపిణి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మావెంకట్‌రెడ్డి, దూసరి శ్రీనివాస్‌లావణ్యగౌడ్, కన్నె ఉమారమేష్‌యాదవ్, అమృత, ఎంఆర్‌ఓలు వీరబాయి, సంధ్యారాణి, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

### దోమల నివారణతోనే వ్యాధులు దూరం



దోమలనివారణపై అవగాహన కల్పిస్తున్న డీఎంసీ ఖాదర్ మోహినుద్దీన్, ఏఎంహెచ్ఓ మైత్రేయి, వైద్యాధికారి దీప్తి ప్రియాంక తదితరులు

**ముషీరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** దోమల నివారణతోనే వ్యాధులు దూరం అవుతాయని మున్సిపల్ డిప్యూటి కమీషనర్ ఖాదర్ మోహినుద్దీన్, ఏఎంహెచ్ఓ మైత్రేయి, వైద్యాధికారి దీప్తి ప్రియాంక అన్నారు. శుక్రవారం డెంగ్యూ వ్యాధిపై ముషీరాబాద్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువు దోమలేనని, దోమలు మన పరిసరాలలో లేకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఎక్కడా నీరు నిలవ లేకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ విద్యా మండలి డిప్యూటి ఐఓఎస్ స్వరూపరాణి, జీహెచ్ఎంసీ సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, ఏఈ మహేష్, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

### భవనం పైనుంచి దూకేందుకు ప్రయత్నించిన వ్యక్తిని రక్షించిన పోలీసులు



రమేష్‌ను కిందికి తీసుకువస్తున్న పోలీసులు

**ఎల్.బి.నగర్, జూలై 12 ప్రభాతవార్త:** భవనం పైనుంచి దూకేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని పోలీసులు రక్షించారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాబాద్ నివాసి తాళ్లపల్లి రమేష్ (45) సెంట్రింగ్ పనిచేసేవాడు. శుక్రవారం రమేష్ భార్య, కొడుకు తిట్టారని కోపంతో మద్యం సేవించాడు. మద్యం సేవించిన మైకంలో చైతన్యపురి డివిజన్ విద్యుత్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న మూడంతస్తుల భవనంపైన ఉన్న వాటర్‌ట్యాంక్ పైకి ఎక్కి చనిపోతానని కేకలు పెట్టాడు. అది గమనించిన స్థానికులు వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేశారు. వెంటనే చైతన్యపురి పోలీసులు సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని రమేష్‌ను జాగ్రత్తగా కిందికి తీసుకువచ్చారు.

### వనస్థలిపురం వివాహిత హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:**

వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని డబ్బు, నగల కోసం ఒక వివాహితను ఉరివేసి హత్య చేసిన ఇద్దరు నిందితులకు న్యాయస్థానం జీవిత ఖైదు విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చింది. ఈ మేరకు అరెస్టయిన నిందితులను మధురైకు చెందిన ఇద్దరు వెల్లై స్వామినాయుడు రాజ్‌కుమార్(30), ముత్తురామ్ అయ్యర్(32)లుగా పోలీసులు గుర్తించారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరచగా డబ్బు నగలకోసం మహిళను హత్య చేసినట్టు తేలింది. దాంతో కోర్టు నిందితులిద్దరికీ యావజ్జీవ శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.

## పరిసరాల పరిశుభ్రతతోనే అంటు వ్యాధులు దూరం

**- బండ్లగూడ కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్**

**నార్సింగి, జూలై 12 ప్రభాతవార్త :**

పరిసరాల పరిశుభ్రతతో అంటు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 8,12, వార్డుల పరిధుల్లో కమీషనర్ శరత్‌చంద్రతో కలిసి "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభంలో కురిసే వానలకు ఈగలు, దోమలు, వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. నీరు, చెత్త నిలువ ఉండే ప్రాంతాలలోనే ఇవి వేగంగా వృద్ధి చెందుతాయని, ఇంటి లోపల, బయట ఉండే పాత టైర్లు, కుండలు, చెట్ల పొదలలో చెత్త, నీరు నిలువ ఉండకుండా చూడాలని తెలిపారు. మన అజాగ్రత్తనే మనలను అంటు వ్యాధులకు గురి చేస్తుందని, మన జాగ్రత్తనే మనకు ఆరోగ్యంను ఇస్తుందని వివరించారు. రోగాలు వచ్చాక అవస్థలు పడేకన్నా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మంచిదని సూచించారు. తాజా ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పలువురు ప్రజల ఇళ్లకు వెళ్లి అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాము, భూపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఫ్రైడే-డ్రైడే ఉత్సవాలను కిస్మత్ పూర్‌లో కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్, బండ్లగూడలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ తదితరులు నిర్వహించి, ప్రజలను అప్రమత్తం చేశారు.



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ మద్దెల లతాగౌడ్.

## చలో కామారెడ్డి పేరిట 14 నుంచి సమగ్ర కులగణన సాధన యాత్ర

**-బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**సైఫాబాద్, జూలై 12 ప్రభాతవార్త:**

బిసిల కులగణన కోసం 'చలో కామారెడ్డి' పేరిట ఈ నెల 14వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కులగణన సాధన యాత్ర నిర్వహిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 14వ తేదీన కామారెడ్డిలో ఈ యాత్ర ప్రారంభమై రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతూ 31వ తేదీన కరీంనగర్‌లో ముగుస్తుందన్నారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బిసిల రిజర్వేషన్‌లను జనాభా దామాషా ప్రకారం పెంచేవరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బిసిలకు తాము అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతంకు రిజర్వేషన్‌లు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చి బిసి డిక్లరేషన్ ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ బిసి డిక్లరేషన్‌ను ప్రభుత్వానికి గుర్తు చేయడానికి ప్రభుత్వంపై నిరంతరం వత్తిడీ చేయడానికి కామారెడ్డి నుంచే ఈ యాత్రను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ యాత్రలో బిసి మేధావులు, కుల సంఘాలు, విద్యావంతులు, మహిళలు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిసి కుల సంఘాల జెఎసి ఛైర్మన్ కుందారం గణేషాచారి, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్, నాయకులు తాటికొండ విక్రమ్‌గౌడ్, శ్యాం, మహేష్‌యాదవ్, మల్లికార్జున యాదవ్ గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు

## బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకుందాం

**-ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్**

**ముషీరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** ఆషాఢంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా జరుపుకునే బోనాల పండుగ ఉత్సవాలని వైభవంగా నిర్వహించుకుందామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని దేవునితోట భవానీ శంకరాలయంలో బోనాల ఉత్సవాలకు సంబంధించి ముషీరాబాద్ నియోజకవర్గంలోని 186 దేవాలయ కమిటీలకు చెక్కులను వారు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పండుగలను ప్రశాంత వాతావరణంలో కలసి మెలసి నిర్వహించుకుందామని అన్నారు. మన రాష్ట్రంలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, అందులో భాగంగానే ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బోనాలకు తెలంగాణ ప్రభుత్వం చెక్కులను అందచేస్తోందని తెలిపారు. గత ఏడాదది కంటే ఈ ఏడాది పది శాతం నిధులను పెంచి ప్రతి దేవాలయానికి చెక్కులు ఇవ్వటం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, కవాడిగూడ కార్పోరేటర్ రచన శ్రీ, గాంధీనగర్ కార్పోరేటర్ పావని వినయ్‌కుమార్, ముషీరాబాద్ కార్పోరేటర్ సుప్రియగౌడ్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, ముషీరాబాద్ ఎమ్మార్వో గోవర్ధన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, రాకేష్‌కుమార్, బల్లా శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయకులు వెంకటేష్, మహేందర్‌బాబు, కాంగ్రెస్ నాయకులు కల్పనాయాదవ్, గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బోనాల చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు

## తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే బోనాల ఉత్సవాలు : ఎమ్మెల్యే తలసాని



దేవాలయాలకు ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ చేస్తున్న రాజ్య సభ సభ్యుడు అనిల్‌కుమార్,డిప్యూటీ మేయర్ శ్రీలత,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని.

**బేగంపేట జూలై 12,ప్రభాతవార్త**

తెలంగాణా సంస్క్రుతిని చాటి చెప్పే బోనాల ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.శుక్రవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయ ఆవరణలో సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని 256దేవాలయ కమిటీల సభ్యులకు 1.69కోట్ల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి,కార్పొరేటర్లు టి.మహేశ్వరి,కొంతం దీపిక,కాంగ్రెస్ ఇంచార్జి కోట నీలిమ,మాజీ కార్పొరేటర్ కిరణ్మయి,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి : తలసాని.**

సికింద్రాబాద్ లోని శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం పరిసరాలలో శనివారం వివిధ శాఖల అధికారులతో కల్సి పర్యటించనున్నట్లు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.శుక్రవారం మహాకాళీ ఆలమయం వద్ద చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ఈ నెల 21వతేదీన జరిగే సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ ,దేవాదాయ,వాటర్‌వర్క్స్ ,ఎలక్ట్రికల్ ,హెల్త్,పోలీస్,ట్రాఫిక్ పోలీస్,అగ్నిమాపక తదితర శాఖలకు చెందిన అధికారులతో కల్సి సమీక్షిస్తారు.బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మ వారి దర్శనానికి ప్రతి ఏటా వివిధ ప్రాంతల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారని,ఈ ఏడాది కూడా అమ్మ వారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు,చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు సూచనలు,ఆదేశాలు ఇస్తారు.

### ఆరోగ్యమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో న్యాయం జరిగేలా కృషి

**-డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**

**చిక్కడపల్లి, జూలై 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో అన్ని సమస్యల పరిష్కారానికి న్యాయం చేస్తానని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీఇచ్చారని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మిత్రల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తమ సమస్యల పరిష్కారానికి ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గిరి యాదయ్య మాట్లాడుతూ కొత్తగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య మిత్రలు చేస్తున్న సేవలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కేడర్‌ను కేటాయించాలని, కనీస వేతనంగా రూ.35వేలు చెల్లించడంతో పాటు టిఎ, డిఎ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగులందరికి హెల్త్‌కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### 20,21 తేదీల్లో "స్టైల్ తత్వ" ఎగ్జిబిషన్

**హైదరాబాద్,జూలై 12,ప్రభాతవార్త:** మహిళా సాధికారత, ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం కోసం ఫిక్కీ లేడిస్ ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో హైటెక్స్ సెంటర్‌లో రెండురోజుల పాటు "స్టైల్ తత్వ " పేరుతో ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు ఎఫ్ఎల్‌వో ఫ్లో హైడ్రావిడ్ చైర్‌పర్సన్ ప్రియా గజాదర్ తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండురోజులపాటు జరిగే ఈకార్యక్రమాన్ని సినీనటి సుమకనకాల ప్రారంభిస్తారని తెలిపారు. ఇందులో 15రాష్ట్రాల నుంచి 200లకు పైగా ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం ఉంటుందని దీంట్లో 212 స్టాల్స్‌లో వివిధ రకాల ఆవిష్కరణలను ప్రదర్శించన్నుట్లు తెలిపారు. ముఖ్యంగా ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, జ్యూవెలరీ ఎక్స్‌పో,తోపాటు పారిశ్రామిక వేత్తల పెవిలియన్, తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్, హ్యాండ్‌లూమ్, హ్యాండీక్రాఫ్ట్ వంటివి ఉంటాయన్నారు. స్టైల్ తత్వ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ద్వారా వందమంది మహిళా రైతులకు ఆధునిక కూరగాయల సాగులో శిక్షణ ఇవ్వడం, సిద్దిపేట క్లష్టర్‌లో నైపుణ్యం పెంచే నేత కార్మికులకు శిక్షణ వంటి సామాజిక కార్యక్రమాలకు కేటాయించబడుతుందని తెలిపారు.

## ప్రయోగాత్మకంగా ట్రాఫిక్ మార్షల్స్ నియామకం

**-ట్రాఫిక్ నియంత్రణా చర్యల్లో ఓ భాగం**



ట్రాఫిక్ మార్షల్ నియామకాల కార్యక్రమంలో మాట్లాడుతున్న కమీషనర్ అవినాశ్ మహంతీ

**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:**

కొత్తగా నియమించబడిన ట్రాఫిక్ మార్షల్ బృందాలు నిబద్ధతతో పని చేయాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాశ్ మహంతి అన్నారు. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ మార్షల్స్ నియమించబడ్డారు. శుక్రవారం సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ మార్షల్ బృందాల నియామకాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రసంగిస్తూ, ట్రాఫిక్‌లో పూర్తి స్థాయి విధులను అప్పగించినందుకు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. పోలీస్ శాఖకు వన్నె తెచ్చే విధంగా ట్రాఫిక్ మార్షల్స్ క్రమశిక్షణతో విధినిర్వహణలో పాల్గొనాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ జాయంట్ కమీషనర్ డి.జోయల్ దేవిస్ ట్రాఫిక్ మార్షల్స్‌ను అభినందిస్తూ వారికి తగ్గ భరోసా కల్పించారు. మార్షల్ బృందాలకు కంపెనీల సహకారంతో ఆకర్షణీయమైన వేతనం చెల్లించబడుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, నిబంధనల ఉల్లంఘన తదితర అంశాలన్నీ పూర్తి స్థాయిలో వీరే పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ శివకుమార్ వీరన్న, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వేంకటయ్య, ఎస్సీఎస్సీ ప్రతినిధులు రమేశ్ రాజా, రాజేష్, రహేజా మైండ్ స్పేస్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## 28న అంబేద్కర్ జీవితంపై నాటక ప్రదర్శన

**తలకొండపల్లి, జూలై12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రం లో ఈ నెల 28న భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర వ్యవ స్థాపకులు జి సుధాకర్ సిపిఎం నాయకులు కానుగుల వెంకటయ్యలు తెలిపారు. తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడూ స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణలో సాయంత్రం 6గంటలకు అంబేద్కర్ జీవిత చరి త్రపై కల్వకుర్తి తాలుకా ప్రజా సంఘాలు మరి యు దళిత సంఘాల ఆధ్వర్యంలో నాటకరూపంలో ప్రదర్శన నిర్వహి స్తున్నామని వారు అన్నారు. మండలంలోని అన్ని గ్రమాల నుంచి ప్రజా సంఘాలు దళిత బహుజన సంఘాల నాయకులతో పాటు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని నాటకం తిలకించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ పూల జ్ఞాన జాతర వ్యవస్థాప కులు సుధాకర్ సిపిఎం నాయకులు కానుగుల వెంకటయ్య పెరమాళ్ల రాజు యాదయ్య దురువుల రమేష్ తదితరులు ఉన్నారు.

## ఐదు లక్షల నిధుల ఎన్ఓసి అందజేత



**తలకొండపల్లి, జూలై12,ప్రభాతవార్త :** నిమ్స్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న బండగల రవికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా ఐదు లక్షల నిధుల ఎన్ఓసికి అనుమంతించారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు ఎంపిటిసి మాజీ జోగు రమేష్ మాజీ డిప్యూటీ సర్పంచ్ జిల్లాల శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల బురిగళ్ల నరసింహ బండగల రామస్వామి శివగల నరసింహ బహుజన నాయకులు బండగల చందు సిలువేరు శివ డిజబండగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



**తలకొండపల్లి, జూలై12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల వెల్జాల్ బాలికల హైస్కూల్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిసిటి శ్రీనివాసమూర్తి వార్డు సభ్యులు విజయ్ కుమార్ శ్రీరామ్ రిపోర్టర్స్ విష్ణువర్ధన్ యాదవ్ శేఖర్ యాదవ్ ఉపాధ్యాయులు లీల నస్రీన్ శేఖర్ పరమేష్ సుజాత విజయ గీతాంజలి నాయకులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులపై రైతుల ఆగ్రహం

### చంద్రధన గ్రామ చౌరస్తాలో రైతుల నిరసన



**తలకొండపల్లి, జూలై12,ప్రభాతవార్త :** రాంపూర్ చంద్రధన మధ్యలో ఉన్న సబ్‌స్టేషన్‌లో పనిచేసే అధికారుల నిర్లక్ష్యం వల్ల గత 30 రోజులుగా రాంపూర్ గ్రామంలో కరెంట్ సరిగ్గా ఉండడంలేదు. కావున సబ్‌స్టేషన్ దగ్గరికి వెళ్తే అధికారులు ఎవరు కూ డా సరిగ్గా స్పందించడం లేదు. లైన్‌మెన్లు కూడా అందుబాటులో లేరు. ఫోన్‌చేస్తే కూడా వాళ్ళ వస్తున్నామని చెప్ప గంట రెండుగం టలకు అయినా కూడా రావడంలేదు. కావున రైతులందరూ చంద్రధన గ్రామ చౌరస్తాలో రైతులందరూ నిరసన వ్యక్తం చేశారు. చంద్రధ సబ్‌స్టేషన్ అధికారుల నిర్లక్ష్యంపై పై అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యలు తీర్చాలని రాంపూర్ గ్రామ రైతులు వారి యొక్క ఆవేదనను నిరసన రూపంలో తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాం పూర్ గ్రామ రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో తైబజార్ వేలం



**తలకొండపల్లి, జూలై12,ప్రభాతవార్త :** తలకొండపల్లి గ్రామ పంచాయతీ శుక్రవారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కె శ్రీకాంత్ ఎంపిడివో అధ్యక్షతన తై బజార్ వేల నిర్వహించడం జరిగింది. ఈ వేల గవర్నమెంట్ నిర్ణయించిన ధర ప్రకారం 1,72,447 రూపాయలుంగా తైబజార్ వేలంలో ఆశ్వయాదయ్య 1,84,000 రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ మాజీ ఎంపిటిసి మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొనడం జరిగింది.

## సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**కేశంపేట జూలై12,ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిదిలోని ఎస్సీ ఎస్టీ రైతులు సబ్సిడీపై అందించే పశువుల మేత జొన్న విత్తనాలు కేశంపేట మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని వీటిని సబ్సిడీపై ఇస్తున్నామని విత్తనాలు కావలిసిన ఎస్సీ ఎస్టీ రైతులు తమ ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పశుశుల ఆసుపత్రి వద్దకు వచ్చి 75శాతం సబ్సిడీతో అందించే ఈ విత్తనాలు మండలపరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అధికారి నివేదిత తెలిపారు.

### తాగుడుకు బానిసై వ్యక్తి అదృశ్యం

**పెద్దేముల్, జులై 12, ప్రభాతవార్త:** తాగుడుకు బానిసై ఓ వ్యక్తి అదృ శ్యమైన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన కండెనోళ్ళ మొగులప్ప సెంట్రింగ్ మేస్త్రిగా పనిచేస్తు జీవనం కొనసాగించేవారు. అతడు కోన్నాళ్ళుగా మద్యానికి బానిసైనాడు. ఈ నెల 9వ తేదిన 10 గంటలకు పోలానికి వెళ్ళొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్ళిపోయాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యలందరు కలిసి వెతకగా అతడి ఆచూకి లభించలేదు. శుక్రవారం మొగులప్ప భార్యకండెనోళ్ళ శ్రీలత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మండల ప్రత్యేక అధికారి రాజరత్నం

**కేశంపేట, జూలై12,ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రపట్ల పూర్తి అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి టి రాజరత్నం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి రాజరత్నం ఆద్వర్యంలో ఆరోగ్యశాఖ అధికారిని నికిత మండల అభివృద్ధి శాఖ అధికారులతో కలిసి వ్యాధుల నియంత్రణపై సమీక్ష సమావేశం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాజరత్నం మాట్లాడుతూ ఈ వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి కాబట్టి వాటి పట్ల తగు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే ఈ నాలుగు నెలలు చాలా కీలకమైనవని వైద్య సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన తగుజాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. వర్షాలు వరదలు వచ్చే సమయంలో కలుషితమైన నీటిని తాగకుండా కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే తాగే విధంగా ప్రజలకు సూచించాలని అన్నారు. ప్రతి శుక్రవారం గ్రామాలల్లో డ్రైడే నిర్వహించి నిల్వ నీటిని తొలగించాలని పారిశుధ్య నిర్వహణలో భాగంగా అంతర్గత మురుగు కాలువలు నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండల వైద్యాధికారి మాట్లాడుతూ మంచినీటి ట్యాంకులు చేతిపంపులు బావులలో క్లోరినేషన్ చేపట్టాలని దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ పిచికారి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంచార్జి ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి మండల మెడకల్ అధికారిని నికిత అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సమంత ఎంఈవో మనోహర్ ఏపిఎం భగవంతు ఎంపివో మరియ అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు



**దౌల్తాబాద్, జూలై 12,ప్రభాతవార్త:** నమ్మదగిన సమాచారంతో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని నీటూర్ గ్రామంలో శుక్రవారంరోజు చోటు చేసుకుంది. దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని నీటూర్ గ్రామంలో జట్టూరి కనకప్ప తండ్రి కనకాద్రి యొక్క కొత్త ఇంట్లో అదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు పేకాట అడుతున్నారని సమాచారం రాగా వెంటనే దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ తన సిబ్బందితో కలిసి అట్టి పేకాట సావరంపై దాడి చేయగ మొత్తం పది మంది ఇంట్లో కూర్చుని పేకాట ఆడుతున్నా వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 29,500 రూపాయల నగదు,8 మొబైల్ ఫోన్లు,421 పేకాట ముక్కలను స్వాదిన పరుచుకోవడం జరిగిందని,అట్టి వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి వారి పైన చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌కు భానుచందర్ శుభాకాంక్షలు

**మేడ్చల్, జూలై 12. ప్రభాతవార్త :** ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతంకు గుండ్లపోచంపల్లి మున్సిపల్ యువ నాయకుడు భానుచందర్ శుభాకాంక్షలు తెలిపాడు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనను శుక్రవారం భానుచందర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించాడు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి కొట్లాడే నాయకుడు ప్రీతం అని ఈ సందర్భంగా ఆయన అన్నాడు. ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన ఆయన భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను అదిరోహించాలని ఆయన కోరాడు.



ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతంకు శుభాకాంక్షలు తెలిపిన భానుచందర్

## ఇంటింటిలో మొక్కలు నాటాలి

### మేడ్చల్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ కౌడె మహేష్



మేడ్చల్ మున్సిపల్ 23 వ వార్డులో మొక్కలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ కౌడె మహేష్

**మేడ్చల్, జూలై 12. ప్రభాతవార్త :** ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కౌడె మహేష్ అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీలోని 23 వార్డులో కౌన్సిలర్ ఇంటింటికి మొక్కల పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు ఎంతో దోహదం చేస్తాయని, అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరాడు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ పవన్, మమత, ఆర్పీలు అనిత, బాలమణి, లావణ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మూడు లారీలు ఢీ ..

### ద్విచక్రవాహనదారుడు మృతి

**కొత్తూర్, జూలై 12, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌హెచ్ 44జాతీయ రహదారి వై జంక్షన్‌లో మూడు లారీలు ఢీకొని ఓ లారీ బోల్తా పడింది. గురువారం జంక్షన్ వద్ద మూడు లారీలు ఢీకొ నడంతో లారీ పక్కన వెళ్తున్న కొత్తూర్ మండలం వెంచర్ల గ్రామానికి చెం దిన పిచ్చకుట్ల అంజయ్య తండ్రి జంగయ్య స్కూటర్‌పై లారీ పడిపో వడంతో స్కూటీపై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతు డుకి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. లారీ డ్రైవర్లకు ముగ్గురికి గాయాలయ్యాయి. లారీ క్యాబిన్‌లో ఇరుకుపోయిన ఒక డ్రైవర్‌ను అతి కష్టం మీద బయటకు తీశారు. ఒకేసారి మూడు లారీలు డీకొనడంతో సుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.



నారపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 12, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం చైర్మన్ బి. కొండల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. మున్సిపల్ పరిధిలోని నారపల్లి సప్తగిరి కాలనీలో దాదాపు ఐదు లక్షల మున్సిపల్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతలోపించకుండా పనులు పూర్తి చేయాలని సదరు గుత్తేదారుకు చైర్మన్ సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్నివార్డుల్లో సమస్యల పరిష్కరానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్డు పర్యవేక్షించిన వారిలో చైర్మన్ వెంబడి కౌన్సిలర్ ఎస్. రవీందర్, స్థానిక నాయకులు కృష్ణారావు, బాస్కర్, సింహాచలం, దాసు తదితర్రులున్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



బోనాలతో బయలుదేరిన మహిళలు

**జిల్లెడు చౌదరిగూడ, జులై 12,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ గ్రామంలో శుక్రవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో అమ్మవారి దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. గ్రామ ప్రజలందరు సుభిక్షంగ ఉండాలని గ్రామ పెద్దలు అమ్మరిని వేడుకున్నారు. వర్షాలు కురిసి పంటలు బాగ పండాలని కోరుకున్నారు. గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మామిడి చెట్ల కోసం తీసిన గుంతలను కొలతలు తీసుకుంటున్న టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, జులై 12,(ప్రభాతవార్త):** ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుంజల్‌పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వార చేపట్టిన మామిడి తోటల గుంతల తవ్వకాన్ని ఆయన పరిశీలించారు. ఉపాధి హామీ పథకం ద్వార ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం ఉచితంగ మామిడి తోటల పెంపకానికి నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. అలాగె ముడు సంవత్సరాల వరకు నిర్వహాన ఖర్చులు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. అర్హులైన ప్రతతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మాణం



ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిని సన్మానిస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, జులై 12,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్‌గా నియమితులైన నగరిని జిల్లెడు చౌదరిగూడ మండల కంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో సన్మాణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా బాద్యతలు చేపట్టిన నగరి ప్రతి ఒక్కరిని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, అశోక్, వెంకటేష్, శేఖర్, సాయిలు, బాలవెంకట్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆదిభట్ల జూలై12,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 పదవ తరగతి బ్యాచ్ మండల పరిధిలోని రిసార్ట్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేశారు. దాదాపు 50 మంది మిత్రులు 22 సంవత్సరాల తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.ఇన్ని రోజుల తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.ఇన్ని రోజుల తర్వాత కలుసుకోవడం వారి ఆనందానికి అవధులు లేవు.ప్రతి ఒక్కరికి జీవితంలో గుర్తుండిపోయే తీపి జ్ఞాపకాలన్ని చిన్నప్పటి స్కూల్లోనే ఉంటాయి.చిన్నప్పుడు వారు చేసిన అల్లర్లు గొడవలు ఆటలు ,పాటలు అన్ని గుర్తు చేసుకుంటూ సమయం మార్చి పోయారు. అందరూ కలిసి ఒక చోట చేరి వారు చేస్తున్న ఉద్యోగాల గురించి ఫ్యామిలీ గురించి బాగోగులు తెలుసుకున్నారు.

### బాల్యమిత్రుడి కుటుంబాన్ని ఆదుకున్న స్నేహితుల బృందం

శేరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ తమతో పాటే చిన్నప్పటి నుండి చదువుకుననన తన చిన్ననాటి స్నేహితుడు జోగు కిరణ్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయమై తన స్నేహితులు అంతా కలిసి బాసటగా నిలిచారు.స్నేహితుల బృందం మొత్తంగా 53 వేల రూపాయలను జమచేసి వారి పిల్లల భవిష్యత్తు కై ఫిక్స్ డిపాజిట్ చేసి దానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను జోగి కిరణ్ కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా మేమున్నాం అన్న భరోసా వారి కుటుంబానికి ఇచ్చారు.

## వరంగల్ జాతీయ రహదారిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 12, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని ఎన్‌టీపీసీ చౌరాస్తా వద్ద బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరుతూ చైర్మన్ బి. కొండల్ రెడ్డి బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్‌ను కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరాస్తా వద్ద వరంగల్ హైద రాబాద్ జాతీయ రహదారిపై బ్రిడ్జి లేకపోవడంతో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. పెరుగుతున్న కాలనీలు, జనాభాను దృష్టిలో ఉంచు కుని జాతీయ రహదారిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి, బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమతో కలిసి రాజ్యసభ సభ్యుడ్ని నగరంలోని నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంపీని కోరినట్లు చైర్మన్ తెలిపారు. చైర్మన్ వినతికి స్పందించిన ఎంపీ లక్ష్మణ్ బ్రిడ్జి ఏర్పాటుకు సానుకూ లంగా స్పందించినట్లు తెలిపారు.



రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కొండల్ రెడ్డి

## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం



పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈఓ హరిశ్చంద్ర తదితరులు

**పూడూరు, జూలై 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందామని మండల విద్యాధికారి హరిశ్చంద్ర పిలుపునిచ్చారు.శుక్రవారం పూడూరు మండలంలోని అంగడి చిట్టంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బడిఈడు పిల్లలు అందరు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగుమీడియంలో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగడి చిట్టంపల్లి,కడ్మూరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఖాజామోయినోద్దీన్,మధు,ఉపాధ్యాయులు హరీష్,పద్మజ,విజయ్‌కుమార్, స్వప్న, మాజీ సర్పంచ్ నవీన్,మాజీ ఉప సర్పంచ్ రవి,మాజీ ఎస్ఎంసి చైర్మన్ రవి,బిఆర్ఎస్ పార్టీనాయకులు బి విఠలయ్య,అంగన్‌వాడీ టీచర్లు,పలువు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గన్నారు.

## గవర్నమెంట్ ప్లీడర్‌గా అడ్వకేట్ మహేందర్‌రెడ్డి

**తాండూరు, జూలై 12, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులోని మున్సిఫ్ కోర్టులో సీనియర్ న్యాయవాదిగా కొనసాగుతున్న మహేందర్‌రెడ్డిని గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించారు. ఈ మేరకు సీనియర్ న్యాయవాది మహేందర్‌రెడ్డిని గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం బార్ అసోసియేషన్ ప్రతినిధులు, తోటి న్యాయవా దులు ఆయనను ఘనంగా సన్మానించారు. మరోవైపు గవర్నమెంట్ ప్లీడర్‌గా నియా మకమైన అడ్వకేట్ మహేందర్‌రెడినిని స్థానిక ఎమ్మెల్యే మనోమార్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.



అడ్వకేట్ మహేందర్‌రెడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

# ప్రజా సేవకే ప్రభుత్వం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,జులై 12, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి లోబడి ప్రజలకు సేవ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు



కల్యాణ లక్ష్మీ, షాధీ ముభారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దానాలను తప్పని సరిగా నెరవేరుస్తుందన్నారు. ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటికే ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు చేరవేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రజాధనాన్ని వృధా చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించేందుకు వీలుగా ప్రజాభిప్రాయ సేకరణ చేసేందుకు సబ్ కమిటీని వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా సేకరణ అనంతరం ఎన్ని ఎకరాలకు రైతు భరోసాను వర్తింపచేయాలో నిర్ణయం తీసుకున్న తర్వాత తప్పని సరిగా రైతులకు పెట్టుబడి కింద ఎకరాకు రూ.15 వేలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల మేరకు రుణమాఫీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా షాదీ ముబారక్ కింద 18 మంది లబ్ధిదా రులకు, కళ్యాణ లక్ష్మి కింద 27 మంది లబ్ధిదారులకు స్పీకర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, ఆర్డిఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ **గుర్రంపల్లి బాలరాజ్, తండ్రి: కీ.శే. గుర్రంపల్లి సత్తయ్య** యొక్క స్వంత పట్టా పొలమైన పెద్దషాపూరు గ్రామము, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా నందు సర్వే నెం.2 (పాతది), సర్వే నెం.230 (కొత్తది) మొత్తం విస్తీర్ణం ఎ.7-30 గుం.లలో మా క్లయింట్‌కు సంబంధించిన ఎ.2-23 గుం.లు నా క్లయింట్ పెద్దనాన్న మరియు పెద్దనాన్న కూతురు గుర్రంపల్లి పద్మమ్మ మధ్యన భూమి తగాదకై మున్సిఫ్ కోర్టులో పడమర/దక్షిణం రంగారెడ్డి జిల్లా కోర్టులో ఓ.ఎస్. నెం.34/1995 మరియు ఐ.ఎ. నెం.80/1995 మున్సిఫ్ కోర్టు వారు గుర్రంపల్లి బాలరాజ్ గారికి పై తెలుపబడిన పట్టా పొలమైన భూమిలో సగభాగము (1/2) కోర్టువారు డిక్రీ ఇచ్చియున్నారు. అట్టి భూమిపై రాజేంద్రనగర్, అత్తాపూర్ కోర్టులో ఫైనల్ డిక్రీకై కేసు జరుగుచున్నది. కావున పై తెలుపబడిన భూమిని ఎవరైనా కొనుగోలు చేసినా, అమ్మినా మరియు ఇతర లావాదేవీలు చేసినా చట్టరీత్యా క్రిమినల్ మరియు సివిల్ కేసులు వేయబడును.

**జిల్లా రమేష్, శిరీష, మారేపల్లి లలిత, చందన**
**అడ్వకేట్లు**
ఆఫీస్ నెం.1, ముంబై కాంప్లెక్స్, మేఘా థియేటర్ ప్రక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-59.
సెల్ నెం: 9505450729



తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు పోటీలు నిర్వహించిన దృశ్యం

# తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్‌లో ముగిసిన ఎంపికల పోటీలు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జూలై 12, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశాల కోసం ఐదు రోజుల పాటు హకీంపేట్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో ఎంపికల పోటీలు ముగిశాయి. శుక్రవారం శామీర్‌పేట మండలం హకీంపేట్‌లోని తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం విద్యార్థుల ఎంపికకు చివరి రోజున పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ నెల 8వ తేదీ నుంచి 12వరకు సెలక్షన్స్ కోసం విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ఎంపికల కోసం పోటీలు నిర్వహించటం జరిగింది. అయితే చివరి రోజున వికారాబాద్, మహబూబనగర్, నారాయణపేట్, జోగులాంబ-గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి పిల్లలు పాల్గొనటం జరిగింది. అయితే రోజుకు కొన్ని జిల్లాల చొప్పున ఎంపికల కోసం పోటీలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్ ఓఎస్‌డి ఎన్.సుధాకర్‌రావు నేతృత్వంలో 4వ తరగతి ప్రవేశాల కోసం సెలక్షన్స్ చేయటానికి పిల్లలకు పోటీలు నిర్వహించటం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాలను 5 గ్రూపులుగా ఏర్పాటు చేసి రోజుకు 5,6జిల్లాల చొప్పున పోటీలు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు వివిధ జిల్లాల డివైఎస్‌ఓలు, స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లు నిర్వహించటం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్ ఓఎస్‌డి ఎన్.సుధాకర్‌రావు పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను వారి తల్లిదండ్రులు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు తీసుకుని రావటం జరిగింది. ఇక పోటీలు ముగిసినందున త్వరలోనే 4వ తరగతిలో ప్రవేశాల కోసం పిల్లల ఎంపిక జాబితా వెలువడనున్నట్లు అధికార వర్గాల నుంచి సమాచారం.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్కలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,జులై12,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు శేషాద్రినగర్ కాలనీలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆరు మొక్కలను తమ వంతుగా నాటాలని కోరారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ భాద్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ రాజేంద్రకుమార్, 4వ వార్డు కౌన్సిలర్ తిరువెంగళ లక్ష్మీ, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటి ఇంజనీర్ సుదర్శనం రఘు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



దాయరకుంట చెరువులో ఆయిల్ బాల్స్, తెమోపాస్‌ను స్ప్రే చేస్తున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జులై12, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో దాయరకుంట చెరువులో "డ్రై డే" భాగంగా దోమల నివారణకు చెరువులో ఆయిల్ బాల్స్, తెమోపాస్ స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు మంచి నీటి నిల్వ ఉండే ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు నీటి తొట్లు, పాత టైర్లు మొదలగు వాటిని ప్రతి శుక్రవారం ఒకసారి ఖాళీ చేసి వాటిని పొడిగా ఉంచాలన్నారు. పాత టైర్లు, డబ్బాలు, పాత్రలు ఇంటి పరిసరాల్లోకి వచ్చే మున్సిపల్ చెత్త బండికి అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా చూడాలన్నారు. ఇంట్లో గల సెప్టిక్ ట్యాంకు పైపులకు జాలి పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ రాజేంద్రకుమార్, 20వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు సుమిత్ర, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటి ఇంజనీర్ సుదర్శనం రఘు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



**కీసర, జులై12, ప్రభాతవార్త:** ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని నాగారం మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గత 80 సంవత్సరాల క్రితం పులకుర్తి పాపమ్మ బావి దగ్గర మైసమ్మ అమ్మవారి గుడి నిర్మించడం జరిగింది. అట్టి ఆలయ పునర్నిర్మాణానికి తమ వంతు సహయంగా 10 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఇలాంటి చరిత్ర కలిగిన దేవాలయాలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. కాలనీవాసులు తమవంతు విరాళంగా వాగోలు రామేష్ బాబు 10 వేలు, లక్ష్మీ సుబ్బయ్య 10 వేలు, చిందం నర్సింహ్మా 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూలకూర్తి నర్సింహ్మా, సత్యంరాజు, చెండి శ్రీనివాస్, నర్సింహ్మా, రాము, ఆంజనేయులు, సంపత్, సత్తి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆధునాతన పడ్లింగ్ సొల్యూషన్స్‌తో సాధికారత కల్పిస్తున్న స్వరాజ్

ఏపీ తెలంగాణ మార్కెట్‌ల్లో ప్రత్యేకంగా మాగాణి నేలల్లో సాగులో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు మహీంద్రాగ్రూప్‌లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్ సమగ్ర మైన పడ్లింగ్ సొల్యూషన్స్ ను అందిస్తుంది. స్వరాజ్ 843 ఎక్స్‌ఎం 742 ఎక్స్‌టీ 744 ఎఫ్‌ఈ స్వరాజ్ 855 ఎఫ్‌ఈ అనే స్వరాజ్ మోడల్స్‌లో అధునాతన ఫీచర్లు పొందుపర్చబడ్డాయి.



డ్రగ్స్ నివారణపై అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**ఘట్‌కేసర్, జూలై 12, ప్రభాతవార్త:** విద్యార్థులు డ్రగ్స్ వినియోగిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కొనక తప్పదని టిజిఎన్‌ఏబి ఎస్‌పి సీతారాం అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం రాచకొండ పోలీసు-తెలంగాణ యాంటీ నార్కొటిక్ డ్రగ్స్ విభాగం ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌పీ సీతారాం మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, డ్రగ్స్ వాడకం వలన కల్గే దుష్ఫలితాలపై విద్యార్థులకు ఆయన వివరించారు. డ్రగ్స్‌తో కుటుంబంపై, సమాజంపై ఎదురవుతున్న సమస్యలు, డ్రగ్స్ వాడకం, నమోదు అవుతున్న కఠినమైన క్రిమినల్ కేసుల విషయంలో ప్రజలందరికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు అనురాగ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలలో 1,200 మంది విద్యార్థులకు టిజిఏఎన్‌బి ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈసందర్భంగా డ్రగ్స్ నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో టిజిఎన్‌ఏబి డీసీపీ సాయిచైతన్య, డిఎస్‌పి సుబ్బిరామిరెడ్డి, మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి, ఏసీపీలు రమేష్, మధుమోహన్, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ బి.రాజువర్మ, ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఎస్‌ఐలు ఎం.చెన్నారెడ్డి, ఎం.శివకృష్ణ, ఏయూ సీఈఓ ఎస్.నీలిమ, స్ట్రాటజీ, డిజిటల్ లెర్నింగ్ డైరక్టర్ అనురాగ్ పల్లా, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.విజయ్‌కుమార్, స్టూడెంట్స్ ఆఫైర్స్ డీన్ వి.శ్రీనివాస్‌రావు, అడ్మిషన్స్ డీన్ మహిపతి శ్రీనివాస్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌కు రూప్‌సింగ్ సన్మానం



ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ను సన్మానిస్తున్న రైప్‌సింగ్‌నాయక్ తదితరులు

**ఘట్‌కేసర్, జూలై 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తేజావత్ బెల్లయ్యనాయక్‌ను మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్ కలిశారు. కాంగ్రెస్ నేత బెల్లయ్యనాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ షెడ్యూల్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్‌గా నియమించడంతో ఆయన బాధ్యతలు సీ్వకరించగా ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మేడ్చల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి నానావత్ శివాజీనాయక్‌లు వెళ్లి బెల్లయ్యనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా రూప్‌సింగ్‌నాయక్ మాట్లాడుతూ ట్రైకార్ సంస్థ ద్వారా వ్యవసాయం, ఉద్యానవనం, సెరికల్చర్, పశుసంవర్ధక రంగాల్లో పేద షెడ్యూల్డ్ తెగల అభ్యున్నతికి, ఆర్థికాభివృద్ధికి బెల్లయ్యనాయక్ కృషి చేస్తారని ఎస్‌టీ వర్గాల ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకొని సూచించారు. ఆయన వెంట నాయకులు నానావత్ బిక్షపతి ఉన్నారు.

## గృహజ్యోతికి లింక్‌లో సవరణలు చేయించుకోవాలి

**-మున్సిపల్ ఆఫీస్‌లో సమర్పించాలి**

**ఘట్‌కేసర్, జూలై 12, ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గృహజ్యోతి పథకానికి ధరఖాస్తు చేసుకున్న ప్రజలు జీరోబిల్లు రావడానికి మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించిన విద్యుత్ శాఖ లింక్‌లో జీరో బిల్లులు రాని వారు సవరణలు చేయించుకోవాలని మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించేవారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత జీరో బిల్లు ఇస్తుందని ప్రజాపాలన ధరఖాస్తులో ఏమైనా సవరణలు ఉంటే సంబంధిత పత్రాలు సమర్పించి సరి చేసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో టిజిఎస్‌పీడిసిఎల్ అధికారులు లింక్ ద్వారా ప్రజలు తమ వివరాలను సిబ్బంది చేత నమోదు చేయించుకోవాలని దీనికి ప్రజాపాలన రశీదు, ఆధార్, కరెంట్‌బిల్లు, తెల్లరేషన్‌కార్డులు సమరి ్పంచి సరిగా అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్‌పై ప్రజలు ఆందోళన పడవద్దని 200 యూనిట్ల లోపు వారికి తప్పకుండా జీరో బిల్లు వస్తుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అర్హులకు పథకాలు సక్రమంగా అందేలా ప్రజాప్రతినిధులు, నాయకులు చొరవ చూపాలని రాధాకృష్ణ ముదిరాజ్ పేర్కొన్నారు.

## ఇద్దరు చైన్‌స్నాకర్ల రిమాండ్..బంగారు గొలుసు స్వాధీనం

**ఘట్‌కేసర్, జూలై 12, ప్రభాతవార్త:**



మహిళ మెడలోంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. గత నెల 17న ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో దారబోయిన రేణుక తన టీస్టాల్ ఉండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు హోండా ఆక్టివా బైక్‌పై వచ్చి సిగరెట్లు కావాలని మాటలు కలిపి రేణుక సిగరెట్లు తేవడానికి లోపలికి వెళ్తుండగా ఒక వ్యక్తి వెనుక నుంచి వెళ్లి ఆమె పుస్తెలతాడు తెంపుకొని ఇద్దరు దుండగులు పారిపోయారు. బాధితురాలు రేణుక జూన్ 17న ఘట్‌కేసర్ పోలీసుకుల ఫిర్యాదు చేయగా క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ అశోక్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. చైన్‌స్నాకర్లను పట్టుకోవడానికి క్రైమ్ సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి నేరస్థుల కోసం అన్ని వైపులా సీసీ టివి కెమెరాలు పరిశీలించి నేరం చేసిన వ్యక్తుల పోటోలను క్రైమ్ వాహనాన్ని గుర్తించి గాలించారు. గురువారం ఉదయం 11 గంలకు చైన్‌స్నాకర్లు బైక్‌పై ఘట్‌కేసర్ వైపు వస్తున్నారనే సమాచారంతో శివారెడ్డిగూడ హనుమాన్ దేవాలయం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నీలిరంగు ఆక్టివా బైక్‌పై వచ్చిన ఇద్దరిని ఆపి ప్రశ్నించగా వారు విద్యార్థులని పేర్లు దేవరకొండ సాయితేజ (20), ఉజ్జని ఆకాష్ (20)లను తెలిపారు. వీరిద్దరూ ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలనే భావనతో ఎక్కడైనా ఒంటిరిగా మహిళలను లక్ష్యంగా చేసుకొని మెడలోంచి బంగారు గొలుసు దొంగలించి వచ్చిన డబ్బులతో ఆన్‌లైన్ గేమ్ ఆడొచ్చని అనుకున్నారు. జూన్ 17న కొండాపూర్‌లో టీస్టాల్‌లో ఒంటరిగా ఉన్న మహిళను రేణుకను గమనించి తనతో మాట్లాడుతూ తన మెడలోని బంగారు పుస్తెలతాడును తెంపుకొని పారిపోయారు. జూలై 8న మధ్యాహ్నం 12 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారంలో నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలోంచి గొలుసు తెంపే ప్రయత్నం చేయగా గొలుసు వీళ్ల చేతికి అందకపోగా అక్కడి నుంచి పారిపోయారు. ఇద్దరు చేసిన నేరాలు, ప్రయత్నాలను వారు అంగికరించగా చోరీ చేసిన గొలుసును వారి ఆక్టివా బైక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈకేసులో ఇద్దరు విద్యార్థులు మహబూబ్‌నగర్‌కు చెందిన దేవరకొండ పాయితేజ (20), మియాపూర్‌కు చెందిన ఉజ్జని ఆకాష్ (20)లను రిమాండ్ చేసినట్లు సీఐ సైదులు తెలిపారు.

## కుక్కల దాడిలో ఇద్దరు మహిళలకు గాయాలు

**ఘట్‌కేసర్, జూలై 12, ప్రభాతవార్త:** కుక్కల దాడిలో ఇద్దరు మహిళలకు గాయాలైన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో గురువారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ గాంధీనగర్‌కు చెందిన రైల్వే ఉద్యోగులు చింతకింద లక్ష్మి, అన్నపూర్ణలు విధులకు వెళ్లే ముందు సామాగ్రి తీసుకొని రోడ్డు పక్కన నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరిపై వీధి కుక్కలు దాడి కరిచాయి. దీంతో లక్ష్మికి ముక ్కపై అన్నపూర్ణకు కాలుకు గాయాలు కావడంతో బాలాజీనగర్‌లోని బస్తీ దవాఖాలో ప్రథమ చికిత్స చేయించుకున్నారు. పట్టణంలో వీధికుక్కల బెడదతో పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి భయపడుతున్నారని స్థానికులు వాపోయారు. వీధి కుక్కల నివారణకు మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమే

**పెద్దేముల్, జూలై 12, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమేనని హెచ్‌ఎం అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటలక్ష్మి, సంగీత, నఫీజ్ సుల్తానాలను ఘనంగా సన్మానించారు. పాఠశాలకు బదిలీపైవచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అన్నపూర్ణ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాతలు, సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని అన్నారు.

## ఉపాధ్యాయులు నవసమాజ నిర్మాతలు

**ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు**



**పెద్దేముల్, జులై 12, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు నవసమాజ నిర్మాతలు, సమాజ మార్గదర్శకులని కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, మాజీ సర్పంచ్ సుమలత అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం హన్మాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అనురాధ బదిలీ కావడంతోఆమేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారు ఉన్నత స్థానానికి ఎదిగేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ శ్రీను, లొంక రాములు, వెంకట్, శేఖర్, విజయ్, రాజు, విజయ్ తదితరులుపాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పంచాయతీ కార్మికుడి మృతి

**పెద్దేముల్, జులై 12, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో పంచాయతీ కార్మికుడు మృతిచెందిన సంఘటన పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందూరు గ్రామానికి చెందిన దగ్గె వెంకటప్ప ( 38) పంచాయతీ కార్మికుడుగా పని పనిచేస్తున్నాడు, శుక్రవారం స్థంబాలపై వీదిలైట్లను అమర్చుతుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ అధికారుల నిర్లక్షం వల్లే వెంకటప్ప మృతిచెండాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయమై ఎస్ఐ గిరికి అడుగగా ఇప్పటి వరకు ఎలాంటి పిర్యాదు అందలేదని తెలిపారు. మృతుడి కుటుంబానికి విద్యుత్‌శాఖ అధికారులు ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి యత్నించిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు,విద్యార్థులు





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి యత్నించి నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించిన ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకులు, విద్యార్థుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు భారీ ర్యాలీతో విచ్చేశారు. కలెక్టరేట్ ముట్టడికి యత్నించి బైఠాయించి నిరసన ప్రదర్శన చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు, నిరసన జ్వాలలు వినిపించారు. స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ రాష్ట్ర ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ఉపకార వేతనాలు ఇవ్వరా అని, వెంటనే చెల్లించాలని. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని, ఫీజులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగ ఉద్యమాలు చేపడుతామన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించటం లేదని విమర్శించారు. సంవత్సరానికి రాష్ట్రంలో సుమారు 14లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. సంవత్సరానికి మూడు వేల కోట్ల రూపాయలు అవసరమని, 2019నుంచి ఇప్పటి వరకు బకాయిలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి రాథోడ్ సంతోష్, జిల్లా అధ్యక్షులు కార్తీక్, ఉపాధ్యక్షులు అరుణ్, వంశీమనోజ్, సహాయకార్యదర్శులు కిరణ్, అవినాష్, సభ్యులు శ్యామ్‌రావు, సుబ్బు, బాలు, అజయ్, శ్రీనివాస్, తేజ, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంరేవంత్‌రెడ్డిని కలిసిన గురునాథ్‌రెడ్డి



**కొడంగల్, జులై 12ప్రభాతవార్త** తెలంగాణా పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్ ఆర్.గురునాథ్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం హైద్రాబాద్ జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్‌గా సముచిత స్దానం కల్పించడంతో సీఎంకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, కొడంగల్ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులున్నారు.

## మహిళలను లక్ష్యాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మండల ప్రత్యేకాధికారి జ్ఞానేశ్వర్**

**కొడంగల్, జులై 12ప్రభాతవార్త** మహిళలను లక్ష్యాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా అటవీశాఖ అధికారి(డీఎఫ్‌ఓ), మండల ప్రత్యేకాధికారి జ్ఞానేశ్వర్ అన్నారు. శుక్రవారం స్దానిక మండల మహిళా సమాఖ్య కకార్యాలయంలో మహిళా శక్తి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలలు, పాఠశాలల విద్యార్దులకు దుస్తులు కుట్టడడం తదితర వాటిని మహిళా సంఘాలకే అప్పగిచడం జరిగిందన్నారు. అంతేగాక మహిళలు ఆర్దిక స్వాలంభన సాధించే దిశగా బర్రెలు, గొర్రెలు తదతర వాటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. సమావేశంలో మండల మహిళా సమాఖ్య ఏపీఎం వెంకన్న, ఎంఎంఎస్ అద్యక్షురాలు అంజిలమ్మ, వీఓలు, ఎంఎంఎస్ ఓబీఎస్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## ఘనంగా నూతన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

**చేవెళ్ల,జులై 12 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలో పోచమ్మ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీంభరత్‌లతో కలిసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తానని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు కృష్ణరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొట్టిన లారీ.. వ్యక్తి మృతి

**కోట్‌పల్లి ,జులై 12,ప్రభాతవార్త;** బైకును డీకొట్టిన లారీ బైకుపై ఉన్న వ్యక్తి మృతి చెందిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం నాడు చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ధారూర్ మండల పరిధిలోని అవుసుపల్లి గ్రామానికి చెందిన పరిగి లాలయ్య తండ్రి అశయ్య వయస్సు (41) బైకు నెం, ఎపి29 బీక్యూ 7645 గల బైకుపై తన బార్యను భారతమ్మను అత్తగారి ఇల్లు అయిన పెద్దేముల్ మండలంలో దింపి మధ్యాహ్నం 1;15 నిమిషాలకు తిరిగి అవుసుపల్లి వస్తుండగా మార్గమధ్యలో ఒగ్లాపూర్ గేట్ సమీపంలో గల కల్వార్టు దగ్గర ఎదురుగా వస్తున్న లారీ నెం, టీఎస్ 25 బీడబ్ల్యు 6187, లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడుపుతూ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న లాలయ్య పక్కన ఉన్న చెట్ల పొదలో పడిపోయాడు అప్పటికే అతనికి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే అక్కడ ఉన్న వారు చికిత్స నిమిత్తం కోసం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే లాలయ్య మృతి చెందాడని వైద్యులు తెలిపారని అక్కడే మృతి దేహనికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని అన్న పరిగి యాదయ్య పిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి పేర్కోన్నారు,



ఆమనగల్లులో జరిగిన పూరి జగన్నాథ్ రథయాత్రను లాగుతున్న భక్తులు

## వైభవంగా పూరీ జగన్నాథ్ రథయాత్ర

**ఆమనగల్లు, జూలై12, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం జరిగిన పూరి జగన్నాథ్(శ్రీకృష్ణుడు) రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. భజనలు, కోలాటాలు, నృత్యాలు, బతుకమ్మ ఆటపాట, కీర్తనలు, శ్రీకృష్ణనామజపంతో భక్తులు పరవశించగా, భక్తిభావంతో పట్టణం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుని పులకించిపోయింది. కూకట్‌పల్లి ఇస్కాన్ టెంపుల్ వారి సౌజన్యంతో స్థానిక భక్తుల ఆధ్వర్యంలో పూరి జగన్నాథ్ రథయాత్ర కన్నుల పండువతో వైభవంగా సాగింది. పుష్పాలతో అలంకరించిన రథాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. సాయంత్రం స్థానిక అయ్యప్పస్వామి టెంపుల్ నుండి ప్రారంభమైన రథయాత్ర హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై గవర్నమెంట్ ఆసుపత్రి, పోస్టాఫీసు, రాజీవ్‌చౌరస్తా, మార్కెట్‌యార్డు మీదుగా బయలుదేరి శ్రీకన్యకపరమేశ్వరి ఆలయం వద్దకు చేరుకుంది. రథయాత్రకు భారీ సంఖ్యలో తరలిరావడంతో దారిపొడవున భక్తులు కిటకిటలాడారు. డీజే సౌండ్‌లతో శ్రీకృష్ణనామ గీతాలు దద్దరిల్లాయి. ఆకాశంలో పేల్చిన టపాసులు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక వాహనంలో విదేశీ భక్తుల సంగీత, నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. శ్రీకృష్ణనామజపంతో వారు వేసిన అడుగులు చూపరులను మంత్ర ముగ్దులను చేసింది. రథయాత్రలో పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, వృద్దులు పాల్గొని శ్రీకృష్ణనామజపం పఠించారు. పూరి జగన్నా థ్ రథయాత్రతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. దాదాపు 5గంటల పాటు సాగిన రథయాత్ర శ్రీకన్యకపరమేశ్వరి ఆలయం వద్దకు చేరుకుని విజయవంతంగా ముగిసింది. స్థానిక పోలీసులు వెన్నంటే ఉంటూ బందోబస్తు నిర్వహించారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పర్యవేక్షించగా రథయాత్ర విజయవంతంగా ముగిసింది. శ్రీకన్యకపరమేశ్వరి ఫంక్షన్ హాలులో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో హాజరై ప్రముఖ భక్తులు శ్రీకృష్ణుని విశిష్టతలతో ప్రవచనలు భక్తులకు వివరించారు. ఆద్యాంతం జరిగిన పూరి జగన్నాథ్ రథయాత్ర భక్తులను మంత్రముగ్దంలో పరవశింపజేసింది. కార్యక్రమంలో నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కీసర, జులై 12, ప్రభాతవార్త:**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 18 వార్డులో పర్యటించి సీజల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్‌లో పర్యటిస్తూ గృహాల వద్ద నిల్వ ఉన్న నీటిని తొలగిం చారు. అందరూ ఇలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్ల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, మురికి కాలువలో నీరు నిల్వ ఉండకుండా చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండుటకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వేయటం జరిగింది. ఇళ్లలో వాడే కుండీలలో నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటని నిల్వ ఉంచకూడదని, కొబ్బరి బోండాలు, టైర్‌లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో ఉంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందన్నారు మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్‌లు కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్, మంగళపురి వెంకటేష్, రామారం శ్రీహరిగౌడ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు, కొత్త భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.